క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 4వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. హనుమకొండలోని వడ్డెపల్లి, టీచర్స్ కాలనీ -2 ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



వరంగల్ క్రైం: హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు పోలీస్‌స్టేషన్‌లో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌జీ శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని భూదందాలు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోటేశ్వర్‌రావుకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: హనుమకొండకు చెందిన గన్నా కోటేశ్వర్‌రావుకు హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఇంజనీరింగ్ విభాగంలో వైర్‌లెస్ కమ్యూనికేషన్ రంగంలో పవర్ అప్లికేషన్ అండ్ సింబల్ డిటెక్షన్ ఇన్ హైలెట్ బెస్ట్ ఎంఐ ఎంఓ ఓఎఫ్‌డీ ఎండిసిస్టమ్ యూజింగ్ పీఎస్ఓ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కోటేశ్వర్‌రావుకు జేఎన్‌టీయూ యూనివర్సిటీ డాక్టరేట్‌ను యూనివర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు ప్రకటించారు. ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కోటేశ్వర్‌రావు తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఆయన ప్రస్తుతం వరంగల్‌లోని బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

కార్మికురాలి హఠాన్మరణం



పుష్ప (ఫైల్)

న్యూశాయంపేట: గ్రేటర్ వరంగల్ 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో జీడబ్ల్యూఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న వనం పుష్ప(45) శుక్రవారం ఉదయం కాశిబుగ్గలోని తన నివాసంలో గుండెపోటుతో మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను బల్దియా శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి పరామర్శించి బల్దియా తరఫున తక్షణ సాయంగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో శానిటరీ జవాన్లు అఖిల్, పవన్, ప్రశాంత్, శంకర్ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారం అందించాలి

ఖిలా వరంగల్: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్‌కు స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ సూచించారు. ఈమేరకు వరంగల్ 37వ డివిజన్ తూర్పుకోటలో టీచర్ వసంత లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అన్న ప్రాసన, పౌష్టికాహారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేసి, పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసి కార్పొరేటర్ మాట్లాడారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పాలు, గుడ్లు, బాలామృతం లాంటి సరుకులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

నయీంనగర్: అంధత్వ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు తెలిపారు. కిషన్‌పుర గురుద్వారాలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుమన్, అజయ్, రాము పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు



రామన్నపేట / కాశిబుగ్గ: కాశిబుగ్గ జంక్షన్‌లో పోలీసుల తనిఖీల్లో భాగంగా నంబర్ ట్యాంపరింగ్ చేసిన వాహనదారుడిని అదుపులోకి తీసుకుని అతనిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబులాల్ తెలిపారు. గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన పుచ్చ కుమారస్వామి అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా వాహనం ముందు ఒక నంబర్ ప్లేట్‌ను, వెనుక మరో నంబర్‌ను ప్లేట్ అమర్చుకుని వాహనం నడుపుతున్న క్రమంలో అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

దేశీ మిర్చి క్వింటా రూ.63వేలు

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం దేశీ మిర్చి క్వింటాలుకు రూ.63,051, కనిష్ట ధర రూ.57వేల ధర పలికిందని ఉన్నత శ్రేణి కార్యదర్శి బి.వి.రాహుల్ తెలిపారు. వండర్ హాట్ మిర్చి క్వింటాలుకు గరిష్ట ధర రూ.36,500, కనిష్ట ధర రూ.30 వేలు పలికిందన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయండి

- అనధికారిక ఫ్లెక్సీలపై కఠినంగా వ్యవహరించాలి
- బల్దియా ప్రజారోగ్య విభాగంపై సమీక్ష సమావేశంలో బల్దియా కమిషనర్ ప్రావీణ్య అసహనం



మాట్లాడుతున్న కమిషనర్ ప్రావీణ్య

వరంగల్ అర్బన్: 'ప్రజారోగ్యం, శానిటేషన్ కీలకమైంది. పనితీరు మెరుగుపర్చుకోండి. పనిచేయిస్తూ.. పర్యవేక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉందని గుర్తించుకోవాలి' అని సీఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్‌ను గ్రేటర్ వరంగల్ కమిషనర్ ప్రావీణ్య మందలించారు. పరిపాలన వ్యవహారాలపై కూల్‌గా సమీక్షలు నిర్వహించే కమిషనర్‌కు శుక్రవారం కోపమెచ్చింది. అధికారులు, సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పరిధిలో దాదాపు 40 వేల కమర్షియల్ దుకాణాల సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 50శాతమే పూర్తి చేస్తే ఎలా అని ప్రశ్నించారు. వారం రోజుల్లోగా సర్వే లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ -2023లో వరంగల్ మహానగరాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోతే వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని అన్నారు. యూనిఫాం ధరించని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. డిప్యూటీ కమిషనర్లు కాలనీల్లో పారిశుద్ధ్య తీరును రోజూ పరిశీలించి, నివేదిక అందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లతోపాటు మరో ఆరు గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే, బల్దియాకు చెందిన ఆరు ఖాళీ స్థలాలను చదును చేసి, వాహనాలను సర్వీసింగ్ చేస్తూ, సొంత వాహనాలుగా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనధికారికంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే వారికి జరిమానాలు విధించాలన్నారు. సమావేశంలో సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఉప కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాస్‌రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఐటీ మేనేజర్ రమేష్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

విద్యకు అధిక నిధులు కేటాయించాలి



నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ బాధ్యులు

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులుకేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీలోని అడ్మిషన్ల డైరెక్టరేట్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిదేళ్లుగా విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులను సర్కారు తగ్గిస్తూ వస్తోందని విమర్శించారు. పీడీఎస్‌యూ కేయూ బాధ్యులు ప్రవీణ్, పవన్, గణేష్, భరత్‌చంద్ర, రమేష్, శ్రీకాంత్, అరుణ్, లక్ష్మణ్, పవన్‌కళ్యాణ్, నందు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

న్యూశాయంపేట: దేశంలోని నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం.. వారిని మోసం చేసిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి విమర్శించారు. హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్, మంద సుచందర్, సుమలత, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేశ్, లక్ష్మణ్, చిట్యాల విజయ్‌కుమార్, చిరంజీవి, హర్ష, సతీష్, నాగరాజు, రాజు, జంపయ్య, అశోక్ పాల్గొన్నారు.

'దళితబంధు'పై శ్వేతపత్రం విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హన్మకొండ అర్బన్: దళితబంధు అమలులో ఇంతవరకు లబ్ధిపొందిన వారి వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్‌ఖన్నా డిమాండ్ చేశారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రమేయంతో పథకం నీరు కారిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడ స్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి టి.ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బచావో సదస్సును విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మంద కుమార్

నయీంనగర్: దేశంలో మత ఆధారిత ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఇంటలెక్చువల్స్ ఫోరం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో భారత్ బచావో సదస్సును ఈనెల 5న హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో ఉదయం నిర్వహిస్తున్నట్టు ఫోరం కన్వీనర్ ఎస్.రామబ్రహ్మం తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రామబ్రహ్మం, మంద కుమార్‌మాదిగ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం ఒక నినాదంగా మాత్రమే కాకుండా కుల, మత, జాతి విద్వేషాలను రెచ్చగొట్టని పాలకుల పాలన ఉండాలని సూచించారు. సదస్సును ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్క శంకర్‌నారాయణ, ఎం.వెంగల్‌రెడ్డి, నల్ల సుధాకర్ రెడ్డి, ఎన్.రవీందర్, పి.వీరస్వామి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుకుమార్ మహాజన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో వలంటీర్లకు శిక్షణ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఈసం నారాయణ

నయీంనగర్: పారిశుద్ధ్య నిర్వహణలో యువ వలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నయీంనగర్ వాగ్దేవి కళాశాల సెమినార్ హాల్‌లో ఆస్కి, కేయూ ఎన్ఎస్ఎస్, మారి ఎన్జీఓ, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 20కళాశాలకు చెందిన 120మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బహిరంగ మల, మూత్ర విసర్జన, తడి, పొడి చెత్త నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్‌లను ఖాళీ చేయుట, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ వంటి నాలుగు అంశాలపై వక్తలు అవగాహన కల్పించారు.

'సస్య భారత్'పై విద్యార్థులకు అవగాహన



ప్రశాంత్‌కుమార్‌ను సన్మానిస్తున్న శ్రీధర్, తదితరులు

ఖిలా వరంగల్: స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా వరంగల్ శంభునిపేట రంగశాయిపేటలోని రెనాల్డ్స్ (శ్రీచైతన్య) పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో సస్యభారత్ కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాలను విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్త ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముక లాంటిదని అన్నారు. అన్నం పెట్టే రైతన్నను అందరూ గౌరవించాలని, పిల్లలకు విద్యార్థి దశ నుంచి వ్యవసాయం గొప్పదనం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, కోఆర్డినేటర్ మహేష్, ఆర్ఐ రామ్, రంజిత్, ప్రిన్సిపాల్ శ్రీధర్, డీన్ వెంకటేష్, ఏఓ సురేష్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కాట్'లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హన్మకొండ అర్బన్: నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ (కాట్-2)లో నక్కలగుట్టలోని శ్రీచైతన్య సీఐపీఎల్ బ్రాంచ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ సురేఖ తెలిపారు. 250మంది విద్యార్థులు కాట్ పరీక్షకు హాజరు కాగా, 240మంది ప్రతిభ కనబరిచి రూ.46 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసపత్రాలు అందుకున్నారని వివరించారు. ఈమేరకు వారిని పాఠశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో ఐపీఎల్ ఇన్‌చార్జ్ ఉదయ్‌భాస్కర్, సీ బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, జెడ్ఎసీ మహేష్, ఆర్ఐ రామ్‌కీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక, నియామకం

ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడిగా స్వామి



కాజీపేట: తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాజీపేట పట్టణం బాపూజీనగర్ కాలనీకి చెందిన మాతంగి స్వామి నియమితులయ్యారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచన మేరకు రాష్ట్ర కమిటీలో స్వామికి అవకాశం లభించింది. ఈమేరకు స్వామికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దేవర మల్లేష్, ఇసంపల్లి సంజీవ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు.

ఆటోడ్రైవర్స్ యూనియన్ కార్యవర్గం

నయీంనగర్: కాకతీయ ఆటోడ్రైవర్స్ యూనియన్‌ను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ హనుమకొండ అధ్యక్షుడు, కాకతీయ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కమిటీ అధ్యక్షుడిగా రాయికంటి రఘు, సలహాదారుడిగా తోట రాజ్‌కుమార్, లీగల్ సలహాదారుడిగా తోట రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

అన్నదాన కమిటీ యాదగిరిగుట్ట సత్రం ఎన్నిక



హన్మకొండ కల్చరల్: అఖిల భారత పద్మశాలి అన్నదాన కమిటీ యాదగిరిగుట్ట సత్రం ఉపాధ్యక్షుడిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, మోక్షారామం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ రామా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

సంక్షిప్తంగా

13నుంచి ఉర్సు ఉత్సవాలు

ఖిలా వరంగల్: ఈనెల 13నుంచి 15వ తేదీ వరకు కరీమాబాద్‌లో హజ్రత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు వరంగల్ తవ్వక్కల్ వెల్ఫేర్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ ఎంఏ.జబ్బార్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ కరీమాబాద్ దర్గా ప్రాంగణంలో కార్పొరేటర్లు మరుపల్లి రవి, మహ్మద్‌ఫుర్కాన్‌తో కలిసి ఉత్సవాల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో హనుమాన్‌నగర్

నయీంనగర్: అభివృద్ధికి ఆమడ దూరంలో హనుమాన్‌నగర్ ఉందని బీజేపీ హనుమకొండ అధ్యక్షురాలు రావు పద్మ ఆరోపించారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా 54వ డివిజన్ హనుమాన్‌నగర్ రోడ్డు -2లో ఇళ్లిల్లు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.

సీపీని కలిసిన ములుగు పోలీస్ అధికారులు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్ శుక్రవారం మర్యాదపూరకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీకి అధికారులు పూలమొక్కలు అందజేశారు.

సీపీకి నిట్ అల్యూమ్ని క్యాలెండర్ అందజేత

కాజీపేట అర్బన్: వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను నిట్ వరంగల్ అల్యూమ్ని అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయనకు నిట్ అల్యూమ్ని రూపొందించిన క్యాలెండర్‌ను ప్రతినిధులు శ్రీనివాస్, ఆనంద్‌కిషోర్, శ్రీకాంత్ అందజేశారు.

ఆపద సమయంలో 100కు డయల్ చేయండి

హసన్‌పర్తి: అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని ఎస్సై విజయ్‌కుమార్ సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ఎల్లాపురంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు.

ఏసీడీ చార్జీలను ఉపసంహరించాలి

కాశిబుగ్గ: విద్యుత్ వినియోగదారులపై విధిస్తున్న ఏసీడీ చార్జీలను రాష్ట్రం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎంసీపీఐయూ నగర కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఓసిటీలోని విద్యుత్ కార్యాలయంలో డీఈ మల్లికార్జున్‌కు వినతిపత్రం అందజేశారు.

మడికొండ టెక్స్‌టైల్ పార్కు సందర్శన

కాజీపేట రూరల్: కాజీపేట మండలం మడికొండ శివారులోని కాకతీయ టెక్స్‌టైల్ పార్కును కాకతీయ రివర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. పరిశ్రమలోని టెక్స్‌టైల్ పనులను డిజిటల్ మీడియాలో క్రోడీకరించారు.

వినోద్‌కుమార్‌ను కలిసిన టీజీఓ నాయకులు

హన్మకొండ అర్బన్: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను టీజీఓ నాయకులు శుక్రవారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు టీజీఓ, సహకార శాఖల డైరీలను టీజీఓ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని జగన్మోహన్ రావు, హనుమకొండ డీసీఓ నాగేశ్వర్‌రావు అందించారు.

రాజకీయంగా ఎదుర్కోలేకే ఆరోపణలు

హసన్‌పర్తి: తనను రాజకీయంగా ఎదుర్కోలేక కొంతమంది వ్యక్తులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని 2వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు మంద మల్లేశం అన్నారు. కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మజ్దూర్ యూనియన్‌లో కార్మికుల చేరిక

ఎంజీఎం: జాతీయ కార్మిక సంఘం భారతీయ మజ్దూర్ సంఘ్‌లో చేరడానికి కార్మికులు ముందుకు రావడం శుభపరిణామని బీఎంఎస్ తెలంగాణ ప్రాంత కాంట్రాక్టు లేబర్ యూనియన్ అధ్యక్షుడు చవ్వ మహేష్‌కుమార్ అన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో పనిచేస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూసీ, టీఆర్ఎస్‌కేవీల నుంచి పలువురు బీఎంఎస్‌లో చేరారు.

సభ అనుమతి రద్దు చేయండి

వరంగల్ చౌరస్తా: వరంగల్ ఆజంజాహి మిల్లు మైదానంలో సాకీబిన్ ఇక్బాల్ షమీ బహిరంగ సభకు అనుమతులు రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేశిరెడ్డి జైపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు వెలగందుల రాజులు తెలిపారు.

3కే రన్‌ను విజయవంతం చేయాలి

వరంగల్ స్పోర్ట్స్: ఈనెల 12న నగరంలో నిర్వహించనున్న 3కే రన్‌ను విజయవంతం చేయాలని రాజ్ ఎరోబిక్స్ డాన్స్ సంస్థ ప్రతినిధి సీహెచ్.రాజ్‌కుమార్ కోరారు. ఈమేరకు రన్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్, డీఎస్పీ పుష్ప చేతుల మీదుగా వేర్వేరుగా ఆవిష్కరించారు.


భద్రకాళి దేవాలయంలో పూజలు

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయాన్ని హాస్య నటుడు రచ్చ రవి శుక్రవారం సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. ఈమేరకు ఆయనకు అర్చకులు మహాదాశీర్వచనం అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ అర్బన్: తెలంగాణ బహుజన మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం క్యాలెండర్‌ను బల్దియా ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ కమిషనర్ ప్రావీణ్య శుక్రవారం ఆవిష్కరించారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



ఖిలా వరంగల్: రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి పనులపై శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ గోపి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పాలక మండలి సభ్యులతో వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఉప కార్య నిర్వహణ ఇంజనీర్ (ఆర్అండ్‌బీ) రాజు తయారు చేసిన మ్యాప్, ఎస్టిమేషన్‌ను కలెక్టర్ పరిశీలించారు. పాలకమండలి సభ్యుల సమక్షంలో అభివృద్ధి పనులను కలెక్టర్ ఆమోదించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఆర్. సునీత, డీఈ రమేష్‌బాబు, ఈఓ సుదర్శన్, కమిటీ మెంబర్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు

నేడు ఉపాధ్యాయుల ఎస్‌బీ పరిశీలన

కాశోజీ సెంటర్: ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రత్యేక విభాగంలో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు వారి బదిలీ దరఖాస్తులో తెలిపిన వివరాలను శనివారం పరిశీలించనున్నారు. డీఈఓ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి సర్వీస్ బుక్ (ఎస్‌బీ), సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని డీఈఓ వాసంతి తెలిపారు. ఈ వెరిఫికేషన్‌లో కేవలం ప్రత్యేక విభాగం (స్పౌజ్, పీహెచ్‌సీ, యూనియన్ లీడర్స్, మెడికల్ గ్రౌండ్స్)లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే హాజరు కావాలన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

కాశోజీ సెంటర్: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేయడంలో ముందున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ జోనల్ ఇన్‌చార్జ్ బంగారు శృతి అన్నారు. శుక్రవారం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం హంటర్‌రోడ్డులోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా జీ-20 దేశాలకు నాయకత్వం వహించే అవకాశం కల్పించడంలో మోదీ కృషి అభినందనీయమన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు.

భాషా పండితుల నిరసన

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలో టెస్ట్ విద్యార్థుల ప్రశ్నాపత్రాలపై హసన్‌పర్తి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. హసన్‌పర్తి, కమలాపూర్, నడికుడ, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్లకు జిల్లా డీసీఈబీ కార్యదర్శి రాజన్న, కోర్సు డైరెక్టర్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ జిల్లాలోని తెలుగు, హిందీ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పండిత పరిషత్ జేఏసీ నాయకులు కానుగుల భద్రయ్య, వేణుగోపాల్, ప్రసాద్‌రెడ్డి, మాధవి, జనార్దన్ పాల్గొన్నారు. అలాగే, భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని వరంగల్ జిల్లా సుందరయ్యనగర్‌లోని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, కమిటీ చైర్మన్లకు పండిత పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల మురళీధర్ వినతిపత్రాలు సమర్పించారు.

కలెక్టర్ సిక్తాకు పలువురి అభినందన



కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



కలెక్టర్‌కు బొకే అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

హన్మకొండ అర్బన్: హనుమకొండ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సిక్తా పట్నాయక్‌ను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ నాయకులు కలెక్టరేట్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అలాగే, కలెక్టర్‌ను మాల మహానాడు జాతీయ నాయకులు మన్నె బాబురావు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ సింగారం రవిప్రసాద్, నాయకులు అంకుస్ రవికుమార్, వెంకటస్వామి, రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లకావత్ బాలాజీనాయక్, 108 ఉద్యోగులు చైతన్య, నరేష్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను సీపీఎం జిల్లా కమిటీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను అంగన్‌వాడీ టీచర్లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'ఉపాధి' నిధులు తగ్గించడం దుర్మార్గం



బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

హన్మకొండ: పేదలు, కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు తగ్గించడం దుర్మార్గమని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావు అన్నారు. బడ్జెట్‌లో ఈజీఎస్‌కు నిధులు తగ్గించడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.3 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.35 వేల కోట్లు మాత్రమే కేంద్రం కేటాయించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, ప్రసంగి, అశోక్, సాంబయ్య, రాజు పాల్గొన్నారు.

బల్దియా కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు, పేదలు

వరంగల్ అర్బన్: ఇళ్ల స్థలాల పట్టాలు, ఖాళీ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో పలు ప్రాంతాలకు చెందిన పేదలు గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్.రంగయ్య, సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు గడిచినా ఇప్పటివరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బల్దియా అడిషనల్ కమిషనర్ రవీందర్ యాదవ్‌కు ప్రజాసంఘాల నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, ఆవాజ్, పీఎస్ఎం బాధ్యులు నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, అరూరి కుమార్, మూర్తి పాల్గొన్నారు.